అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

- ప్రజావ్యతిరేక విధానాలపై, పెండింగ్ బిల్లులపై నిలదీస్తాం
- మాజీ సర్పంచ్‌ల పోరం జేసీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు

సిరిసిల్ల రూరల్ : మధును అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు, చందుర్తిలో..

సిరిసిల్ల రూరల్, మే 27 : ప్రజాపాలనలో అక్రమ అరెస్టులు, నిర్బంధనాలు ఉండవని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి, అవే అక్రమ అరెస్టులు, నిర్బంధనాలు చేస్తూ రాక్షసపాలన చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్‌ల ఫోరం జేఎసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్ల మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర జేఎసీ పిలుపు మేరకు సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని ఆయన నివాసంలో మాట్ల మధును అదుపులోకి తీసుకొని పోలిస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాట్ల మధును పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచుకుని, పోలీస్‌స్టేషన్‌పై గదిలో నిర్బంధించారు. చేతిలోంచి ఫోన్ లాక్కొని, ఎవరిని కలవనివ్వకుండా, మాట్లాకుండా, పోలీసులు నిర్బంధించారు. కొన్నేళ్లుగా మాట్ల మధు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గొంతెత్తి పోరాడుతున్న విషయం తెలిసిందే. సిరిసిల్లలో ప్రొటోకాల్‌పై నిలదీసి, ప్రొటోకాల్ ఉల్లంఘించడంపై ఏకంగా కలెక్టర్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో లేకుండా అధికారిక కార్యక్రమాల నిర్వహిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించడంతో ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు సిరిసిల్లలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రెవంత్‌రెడ్డి ఫొటో పెట్టాలని నానా హంగామా చేయగా, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. పోలీసులు కాంగ్రెస్ నేతలను వాహనంలో మరక పడకుండా పంపించి, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై లాఠీచార్జీ చేశారు. దీనిపై జిల్లాలోని పార్టీ నేతలు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఆగయ, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి సైతం స్పందించారు. ఎన్ని కుట్రలు, అరెస్టులు, నిర్బంధనాలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలు, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కాగా, పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మధును కలవడానికి వచ్చిన బీఆర్ఎస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులను కలవనియకపోవడంతో పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేయడం గమనార్హం.

ప్రగతి భవన్ తరలివెళ్తున్న మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

చందుర్తి, మే 27 : తమ పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం ప్రగతి భవన్ బయలుదేరుతున్నారన్న సమాచారంతో సోమవారం ఉదయం మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు దమ్మ అంజయ్య, బీజేపీ నాయకుడు సిరికొండ శ్రీనివాస్‌ను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రజా భవన్ వేదికగా వినతులను స్వీకరిస్తామన్న ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పాజుల్‌నగర్ శివారులో పులి అడుగులు

ఫాజుల్‌నగర్ ఆటవీ ప్రాంతంలో పులిసంచారం

వేములవాడ రూరల్, మే 27: వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ గ్రామ శివారులోని ఆటవీప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అనవాళ్లు కనబడడంతో సమీప గ్రామ ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఫాజుల్‌నగర్ శివారులో ఓ రైతుకు చెందిన గేదెపై దాడి చేసింది. అనంతరం ఆటవీశాఖ అధికారులు ఫాజుల్‌నగర్ ఆటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు ప్రకటించడంతో పాటు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దాదాపు నేల రోజుల తర్వాత మరోసారి పులి అడుగులను గుర్తించిన గొర్ల కాపారులు గ్రామస్తులకు వెల్లడించారు. దీంతో ఆటవీ ప్రాంతంలో ఉన్న సమీప గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా నీటి కోసం పులి వచ్చిన్నట్లు అక్కడి పులి అడుగులను గుర్తించిన వారు తెలియజేయడంతో పాటు నల్గొండ గుట్టల వైపు వెళ్లిన్నట్లు పులి అడుగులను చూసి స్థానికులు వెల్లడించారు. కాని, ఆటవీశాఖ అధికారులు మాత్రం పులి సంచారంపై మళ్లీ ప్రకటన చేయలేదు.

ట్రాక్టర్ అతివేగానికి వృద్ధుడి బలి

డ్రైవర్‌పై చర్య తీసుకోవాలని కూతురు ఫిర్యాదు

ఇల్లంతకుంట, మే 27 : ట్రాక్టర్ అతివేగానికి వృద్ధుడు బలైన సంఘటన మండలంలోని వంతడుపుల గ్రామ శివారులో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నర్సక్కపేట గ్రామానికి చెందిన చీకోటి నర్సయ్య (60) మండలంలోని వంతడుపుల గ్రామ శివారులో వ్యవసాయ భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. యాసంగిలో మక్కజొన్న పంట వేసి, మక్క కంకులను ఆరబోమడానికి ఇంక్కో ప్రాంతానికి తరలిండానికి గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను తీసుకు వచ్చిలోడు చేసుకొని ఖాలీ చేసి తిరిగి వస్తుండగా డ్రైవర్ ట్రాక్టర్ అతివేగంగా నడపడంతో ట్రాక్టర్ ఇంజిన్‌పై కూర్చున్న మృతుడు జారి టైర్ కింద పడడంతో వృద్ధునిపై నుంచి ట్రాక్టర్ వెల్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్‌ను వేగంగా నడిపి మా నాన్న చావుకి కారణమైన డ్రైవర్ బీహార్ రాష్ట్రానికి చెందిన సురేందర్ కుమార్ (26)పై చర్యలు తీసుకోవాలని మృతుడి కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. కూతురు భాగ్య ఇచ్చిన ఫిర్మాదు మేరకు ఏఎస్ఐ ఫసియోద్దీన్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోలీసుల వైఖరి సరికాదు

ముస్తాబాద్, మే 27: సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జి చేయడాన్ని మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు తీవ్రంగా ఖండించారు. మండలంలోని మోహినికుంటలో మంగళవారం మాట్లాడుతూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్న తరునంలో ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకొలేక బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ దాడులకు దిగుతున్నారని పేర్కొన్నారు.

మహిళా హత్య కేసులో నిందితుల అరెస్టు

- వివరాలు వెల్లడించిన ఎస్పీ మహేశ్ బీ గితె
- రౌడీషీటర్ మనోజ్, ప్రోత్సహించిన తల్లిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

నిందితుల అరెస్టును చూపిస్తున్న చందుర్తి సీఐ

తెలంగాణ చౌక్, మే 27: భూ వివాదంలో మహిళను హత్య చేసిన మనోజ్ అనే రౌడీషీటర్, అతడి తల్లిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ మహేశ్ బీ గితె మంగళవారం ఒక ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. ఈ మేరకు చందుర్తి మండలానికి చెందిన బోల్లు మల్లవ్వ(57)కు సమీప బందువు అయిన బోల్లు మనోజ్‌ల కుటుంబాలకు కొంతకాలంగా భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాగైన బొల్లు మల్లవ్వ అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతో మనోజ్‌తల్లి మోహి నవ్వ ప్రోత్సాహంతో కక్ష్యపూరితంగా మల్లవ్వను హతమార్చినట్లు తెలిపారు. సోమవారం మృతురాలు బొల్లు మల్లవ్వ వ్యవసాయ పనులు ముగించుకొని తమ పుశువుల కొట్టంవద్ద నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి సమీపంలో కత్తితో దాడికి పాల్పడగా మృతి చెందినట్లు పేర్కొన్నారు. కాగా, హత్య చేసిన నిందితుడు మనోజ్ నేరుగా చందుర్తి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోగా హత్యకు ప్రోత్సహించిన తల్లి మల్లవ్వలపై కేసు నమోదు చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 2023లో హత్య, దొంగతనం, బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందితుడుగా ఉన్న మనోజ్‌ని గతంలో రెండు కేసుల్లో జువైనల్ హోమ్‌కి, మరో రెండు కేసుల్లో రిమాండ్ చేసినట్లు తెలిపారు. పై కేసులు కోర్టుల్లో ట్రయల్‌నందు ఉన్నందున కోర్టు మానిటరింగ్ సిస్టం బలోపేతం చేసి తరుచూ రివ్యూ చేస్తూ నిందితునికి శిక్షలు పడేలా పోలీస్‌శాఖ కృషి చేస్తుందన్నారు. పలు కేసుల్లో నిందితుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మనోజ్‌పై 2024లో రౌడీషీటర్ ఓపెన్ చేసి నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పలు మార్లు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో రౌడి షిటర్స్‌పై నిరంతరం నిఘా మరింత కఠినతరం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గెలుపు, ఓటమిని సమానంగా తీసుకోవాలి

- నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- నిజామాబాద్‌లో క్రీడాకారులకు బహుమతులు అందజేత

బహుమతి ప్రదానం చేస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, మే 27: క్రీడాల్లో గెలుపు, ఓటమిని సమానంగా తీసుకోవాలని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. నిజామాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ అధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఈమేరకు ఫైనల్ మ్యాచ్ హోరాహోరీ జరుగగా చల్మెడ హాజరై వీక్షించారు. అనంతరం మొదటి బహుమతి గెలుపొందిన ఫ్రంట్ లైన జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన సుప్రీమ్ స్పాటన్స్ జట్టుకు బహుమతులను ప్రదానం చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో చల్మెడ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతక్రీడాకారులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించి టోర్నీ నిర్వహించిన కెంద గంగాధర్‌ను చల్మెడ అభినందించారు. సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అనుపాటి భూంరెడ్డి, కాశవేణి మహేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య, నేతలు పర్శరాములు, సంతోష్, వంశీకృష్ణరావు, లక్ష్మణ్, మహేందర్, మల్లేశం, జీవన్‌గౌడ్ పాల్గొన్నారు.

గిరిజన బీఆర్ఎస్ నాయకుల ముందసు అరెస్టు

పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుడు

రుద్రంగి, మే 27 : మండల కేంద్రంలో గిరిజనతండాల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు మంగళవారం ముందసు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గిరిజన బీఆర్ఎస్ నాయకులు గజన్‌లాల్ మాట్లాడుతూ , రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ దాడి హేయమైన చర్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు వద్ద ఘటనలో భాగంగా గిరిజనతండాల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందసు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన బీఆర్ఎస్ నాయకులు, పోలీసులు మజీద్, ప్రభాకర్ ఉన్నారు.

దొంగతనం కేసుల్లో ఇద్దరికి జైలు

తెలంగాణ చౌక్, మే 27: సిరిసిల్ల పట్టణంలోని పలు దొంగతనం కేసులల్లో ఇరువురికీ సంవత్సరంపాటు జైలు శిక్ష, వందరూపాయల జరిమాన కోర్టు విధించినట్లు టౌన్ సీఐ కృష్ణ మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్‌కు చెందిన అన్నాల్‌దాస్ శ్రీనివాస్ ఇంట్లో 2021 సంవత్సరంలో దొంగతనంకు పాల్పడిన సిద్దిపేట పట్టణంలోని హరిష్‌రావు నగర్‌కు చెందిన కిమ్మసారం సురేష్ సుమారు ఇరువై వేయిల రూపాయల విలవగల బంగారు అభరణాలు దొంగతనం చేయగా అప్పటి ఎస్ఐ సుధాకర్ నిందితుడు సురేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచగా, అలాగే పట్టణంలోని మార్కెట్ పరిధిలో గల పెద్దమ్మ ఆలయంలో దొంగతనంకు పాల్పడిన జగిత్యాల జిల్లా లక్షట్‌పేట మండలం గుడిరేవు గ్రామానికి చెందిన సిరికొండ నరేష్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి కేసు పూర్వపరాలును పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ సంవత్సరంపాటు జైలు శిక్షతో పాటుగా వందరూపాయలు జరిమాన మంగళవారం విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

యువకుడికి దేహశుద్ధి

చందుర్తి,మే27: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడికి దేహశుద్ధి చేసిన ఘటన సోమవారం అర్ధరాత్రి అనంతపల్లిలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..అనంతపల్లి గ్రామంలో బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న ఓ ఇంట్లోకి చొరబడి మద్యం సీసాలు, డబ్బులు దొంగిలించేందు కు ప్రయత్నించగా పట్టుకున్న నిర్వాహకులు, గ్రామస్తులు చితకబాది దేహశుద్ధి చేసి, పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్, మే 27: ఇందిరమ్మ ఇళ్ల ఇప్పిస్తామని ఎవరైన డబ్బులు అడిగితే అధికారులకు ఫోన్ చేయాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, అర్బన్ మండలం అగ్రహారం శ్రీ కన్వేషన్‌లో ఇందిరమ్మ లబ్ధిదారులకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రొండి రాజుతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

ఇల్లంతకుంట రూరల్, మే 27 : మండలంలోని వెల్జిపూర్ గ్రామానికి చెందిన గొల్లకోమటి అనిల్ యువకుడు జమ్మూకశ్మీర్‌లో ఆర్మీలో జవాన్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని మంగళవారం స్వగ్రామానికి రాగా , గ్రామస్తులు అనీల్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్లకోమటి శంకర్, గుండ వెంకటేశం, పర్శరాం, నరేష్‌రెడ్డి, పరశురాం, అనీల్‌రెడ్డి, బాబు, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, మే 27 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ హుండీ లెక్కింపు నేడు బుధవారం ఉదయం ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించబడుతుందని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై ఉదయం 8 గంటలకు నిర్వహించబడే ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది విధిగా హాజరుకాగలరని వారు వెల్లడించారు.

నేత కార్మికులు మనోధైర్యం కోల్పోవద్దు

సిరిసిల్ల రూరల్, మే,27: నేతకార్మికులు మనోధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు సూచించారు. ఈ మేరకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలోని పద్మశాలీసంఘ భవనంలో మంగళవారం మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్, చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటర్ వేముల మార్కండేయులు, జక్కన్న దేవదాసు, కొండ ఉమ, బూర శ్రీమతి, మ్యాన బాలకిషన్, మహేంద్ర ఉన్నారు.

యోగా శిక్షణ..

వేములవాడ, మే 27: జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం దశాబ్ది వేడుకల సందర్భంగా యోగా ఫర్ వన్ ఎర్త్ నినాదంతో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయూష్ జిల్లా నోడల్ అధికారి శశి ప్రభ తెలిపారు. మంగళవారం నుంచి జూన్ 21వ తేదీ వరకు హరితయోగా, యోగా వాక్, యోగా సంగమం, యోగా ప్రభావ అనే నాలుగు కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తామన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారుల పర్యవేక్షణలో యోగా శిక్షకులతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో 30మంది సాధకులతో యోగా శిక్షణ అందించామన్నారు. డీపీఎం తిరుపతి, పుష్ప లత, యోగ టీచర్ యెలిగేటి కృష్ణ, ఆశలు లత, హేమలత, ఉమా, జయ, విజయ, దేవదాసు, తదితరులు ఉన్నారు.

సింగారంలో దర్గా షెడ్డు కూల్చివేత వివాదాస్పదం

- అక్రమ నిర్మాణమంటూ అధికారులకు ఇటీవల బీజేపీ నేతల ఫిర్యాదు
- ఉదయం 5 గంటలకు కూల్చివేసిన అధికారులు
- గ్రామస్తుల ఆగ్రహం
- ప్రెస్‌మీట్‌కు సిద్ధమవుతున్న బీజేపీ నేతల అడ్డగింత
- ఊళ్లోకి రానివ్వబోమని హెచ్చరికలు
- ఉద్రిక్త వాతావరణం

సింగారంలోని దుర్వేశావలి దర్గా గుట్టపై అధికారులు కూల్చివేసిన షెడ్డు

ఎల్లారెడ్డిపేట, మే, 27: సింగారం గ్రామంలోని దుర్వేషావలి దర్గా గుట్టపై సందర్శకుల కోసం వేసిన షెడ్డును రెవెన్యూ అధికారులు కూల్చివేయడం వివాదాస్పదమైంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. ఇటీవల దుర్వేషావలి దర్గా గుట్టపై ఉర్సు ఉత్సవాల సందర్భంగా సందర్శకుల కోసం షెడ్డు నిర్మించుకున్నారు. అయితే ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించారంటూ ఇటీవల బీజేపీ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. అక్రమ నిర్మాణమని గుర్తించి, నోటీసులు ఇచ్చారు. మంగళవారం ఉదయం 5గంటలకే దర్గా గుట్టపైకి చేరుకొని కూల్చివేయగా, గ్రామస్తులు ఘటనపై ఆవేదన చెందారు. ఆగ్రహించారు. అదే సమయంలో షెడ్డును కూల్చివేయించని స్థలంలోనే బీజేపీ నాయకులు ప్రెస్‌మీట్ ఉందని సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్‌గా మారగా, అప్పటికే వారిపై ఆగ్రహంగా ఉన్న గ్రామస్తులు గ్రామ పొలిమేరలో అడ్డుకునేందుకు గుమి గూడారు. బైక్‌లపై వచ్చిన పది మంది యువకులు కాషాయం కండువా వేసుకుని గ్రామంలో టీతాగేందుకు నిలబడి ఉండడాన్ని గ్రామస్తులు గమనించారు. ఎందుకొచ్చారంటూ బీజేపీ కార్యకర్తలపై తిరగబడడంతో అక్కడి నుంచి పారిపోగా, ఒకరు మాత్రం అక్కడే చిక్కుకుపోయారు. గ్రామస్తులు ఆగ్రహంతో అతడిపైకి వెళ్తుండగా, పోలీసులు అప్రమత్తమై తమ వాహనంలో అక్కడి నుంచి తప్పించారు. బీజేపీ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ తమ గ్రామంలో మత, కుల విద్వేషాలు సృష్టిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అదే సమయంలో కొందరు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు కారులో వస్తున్న క్రమంలో బీజేపీ నాయకులని భావించి అడ్డగించారు. గ్రామంలో నుంచి పంపించి వేశారు. మా గ్రామంలో అనవసరమైన గొడవలు సృష్టిస్తే ఊరుకోబోమని, ఊళ్లోకి ఏ ఒక్క బీజేపీ నాయకుడిని రానివ్వమంటూ పోలీసుల ముందే గ్రామస్తులు హెచ్చరించారు. ఈ క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆర్ గోపి నాయకులతో కలిసి గ్రామానికి వచ్చే ప్రయత్నం చేయగా నారాయణపూర్ శివారులో పోలీసులు అడ్డుకుని ఠాణాకు తరలించారు. అయితే గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ఎస్పీ మహేశ్ బిగితే ఆధ్వర్యంలో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్ పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. పరిస్థితి చక్కబడిన తర్వాత రెడ్డబోయిన గోపి ఎల్లారెడ్డిపేటలో ప్రెస్‌మీట్ పెట్టి, షెడ్డు వేసిన భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ విషయమై తహసీల్దార్ సుజాతను వివరణ కోరగా, ప్రభు త్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మించినకారణంగా నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి కూల్చివేసినట్లు తెలిపారు.

అయ్యో పాపం..

- కండ్లెదుటే పాడిగేదెలు కరెంటుషాక్‌తో మృతువ్యాత
- తల్లడిల్లిన రైతు కుటుంబం
- నిమ్మపల్లిలో ఘటన

మృతి చెందిన గేదెలను చూపుతున్న రైతులు

కోనరావుపేట, మే 11: మహిళా సంఘంలో అప్పుతెచ్చి పాలిచ్చే గేదెలను సాదుకుంటే కరెంట్ షాక్ తగిలి కండ్లెదుటే గేదెలు కానరానిలోకాలకు వెళ్లాయి. మృతిచెందిన కళేబరాలను చూసి రైతు కుటుంబ తల్లడిల్లింది. అయ్యో బిడ్డలలా మీతోనే బతుకుతున్న మాకు విడిచిపెట్టిపోతిరా అంటూ రైతు దంపతులు వీటిని చూస్తూ బోరున విలపించారు. ఈవిషాదకర ఘటన కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కూస రాంరెడ్డి, పుష్పలత తమకు ఉన్న చిన్నపాటి వ్యవసాయంతో పాటు మూడు పాడిగేదేలను సాదుకుంటున్నారు. వాటిని కంటికిరెప్పలా చూసుకుంటూ రోజు మేత వేస్తూ వాటి నుంచి వచ్చే పాలను కేంద్రంలో పోస్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు. ఈక్రమంలో రైతు రాంరెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో పచ్చిగడ్డి కోసమని ఉదయాన్నే తోలుకువెళ్లాడు. తన పక్కనే ఉన్న చందనగిరి లక్ష్మీనారాయణ పంట పొలంలో విద్యుత్ స్తంబాల నుంచి విద్యుత్ వైరు తెగిపడి ఉండగా గేదెలు వాటిని తగిలాయి. ఒక్కసారిగా షాక్‌కు గురికాగా గమనించిన రైతు రాంరెడ్డి వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ఆఫ్ చేశాడు. కానీ, అప్పటికే గేదెలు మృత్యు వాతపడ్డాయి. మరో గేదె ప్రమాదం నుంచి బయటపడింది. రెండు గేదెలు కలిపి రూ. లక్ష 50వేల వరకు నష్టపోయామని రైతు తెలిపాడు. బాధిత కుటుంబాన్ని స్థానిక నేతలు గోగు ప్రతాపరెడ్డి, దొంతర వేణి శ్రీనివాస్, పూడూరి ప్రవీణ్ పరామర్శించి, ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు.

నేల ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతాయి

ఇల్లంతకుంట, మే 27 : నేల ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతాయని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని పొత్తూరులో రైతు రవీందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో మట్టి పరీక్షలు చేయించుకుని తదనుగునంగా పంటలు, ఎరువులు వేసుకున్నట్లైతే మంచి దిగుబడులు సాధించడానికి సాధ్యమవుతుందన్నారు. ప్రతి రైతు వ్యవసాయ పొలంలో మట్టి పరీక్షలు చేయించుకుని తదనుగునంగా సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులు పరిమితంగా వాటినట్లైతే రైతులు మంచి దిగుబడులు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈవో లలిత, రైతు రవీందర్ రెడ్డి ఉన్నారు.

చల్మెడ పరామర్శ

వేములవాడ, మే 27: సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పోలీసుల లాఠీచార్జిలో గాయపడ్డ సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణిని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మంగళవారం పరామర్శించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌కు వెళ్లి చక్రపాణి మాట్లాడి, ఘటనపై ఆరా తీశారు. ఇక్కడ జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగా రావు, గూడూరి ప్రవీణ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ మురళి, ప్రభాకర్ రావు, సత్తార్, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతలకు..

శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్‌రెడ్డి

సిర